# సాక్షి అనకాపల్లి

శనివారం । 6 । జనవరి । 2024




## న్యూస్‌రీల్

### సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కోర్సులు

- రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న పోలా భాస్కర్

యలమంచిలి: రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ అన్నారు. యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల నుంచి 43 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ విద్యాభ్యాసం అనంతరం ఉపాధి అవకాశాలు ఏర్పడే విధంగా నైపుణ్యంతో కూడిన శిక్షణ కల్పించి ప్రభుత్వ కళాశాలల్లో విద్యపై ఆసక్తి పెంపొందించేలా చూడాలని పేర్కొన్నారు. యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు మెరుగుపడి నాక్‌లో ఏ గ్రేడ్ సాధించిందని, అటానమస్‌లో స్వతంత్ర ప్రతిపత్తి సాధించి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ ఏజీవో తులసి మస్తానమ్మ, జోన్ -1 ఆర్‌జేడీ శోభ, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### నేడు కనకమహాలక్ష్మి అమ్మవారి రథయాత్ర

దాబాగార్డెన్స్ : మార్గశిర మాసంలో ఏటా కనకమహాలక్ష్మి అమ్మవారికి నిర్వహించే రథోత్సవ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరగనుంది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని జగదాంబ జంక్షన్ సమీపాన మహారాణిపేటలోని అంబికాబాగ్ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి జగదాంబ జంక్షన్, టర్నర్ చౌల్ట్రీ, పూర్ణామార్కెట్, ఏవీఎన్ కాలేజీ డౌన్ రోడ్డు, టౌన్‌కొత్తరోడ్డు, రీడింగ్ రూమ్ మీదుగా ఆలయం వరకు రథోత్సవం సాగనుంది.

### చోడవరం బీసీ హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

తుమ్మపాల: చోడవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ ఆర్.చిన్నయ్యను సస్పెండ్ చేసినట్టు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కె.రాజేశ్వరి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. వసతి గృహంలో క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడ్డారన్న ఆరోపణలతో ఆయనపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల హాస్టల్ బాలురు వ్యసనాల బారిన పడిన వీడియో వైరల్ అయిన నేపథ్యంలో ఆమె ఈనెల 4వ తేదీన క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఆయన సస్పెన్షన్‌లో ఉంటారని పేర్కొన్నారు.

### తాళ్లపాలెంలో గవర్నర్ హరిబాబు



మిజోరాం గవర్నర్ హరిబాబును సత్కరిస్తున్న బీజేపీ నేత పొన్నగంటి అప్పారావు

కశింకోట: మిజోరాం గవర్నర్ కె.హరిబాబు శుక్రవారం కాసేపు తాళ్లపాలెంలో గడిపారు. రాజమండ్రిలో జరుగుతున్న తెలుగు మహాసభలకు వెళుతూ తాళ్లపాలెంలోని ఓ హోటల్ వద్ద ఆయన ఆగారు. అక్కడ మిత్రుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి అప్పారావును కలిశారు. హరిబాబును సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువాతో అప్పారావు సత్కరించారు. తేనీటి విందు అనంతరం హరిబాబు రాజమండ్రి బయలుదేరి వెళ్లారు.

### కలెక్టర్ బాబు పెళ్లి కొడుకాయెనే..



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న మౌర్య భరద్వాజ్ దంపతులు

సింహాచలం (విశాఖపట్నం): ఐఏఎస్‌కు ఎంపికై శిక్షణ అనంతరం ఇటీవల కడప అసిస్టెంట్ కలెక్టర్‌గా నియమితులైన నర్సీపట్నం యువకుడు మౌర్య భరద్వాజ్ ఓ ఇంటివారయ్యారు. ఆయనకు గురువారం విశాఖలో వివాహమైంది. శుక్రవారం నూతన వధూవరులిద్దరూ సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. వారి పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అందజేశారు.

---



కశింకోట జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్



కంటి పరీక్షలు జరుపుతున్న ఆప్తాలమిక్ సంధ్య



మాకవరపాలెం మండలం రాచపల్లిలో రోగులకు మందులు అందజేస్తున్న సిబ్బంది

## ● ఆరోగ్యమస్తు

జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం జిల్లాలో ఫలవంతంగా సాగుతోంది. జనరల్ మెడిసిన్ వైద్యులతోపాటు నిపుణులు పాల్గొని రోగులను పరీక్షిస్తున్నారు. తమ చెంతకే వచ్చి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కంటి పరీక్షలు నిర్వహించి, అద్దాలు ఇస్తున్నారు. అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ కోసం ఈసీజీ వంటి పరికరాలతో పరీక్షలు చేస్తున్నారు. అత్యవసరమైతే పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు.

-సాక్షి న్యూస్‌లైన్ నెట్‌వర్క్

---

# కైలాసగిరిపై స్కై బ్రిడ్జ్

- స్కై సైక్లింగ్.. జిప్‌లైన్‌కు టెండర్లు పూర్తి
- కొద్ది నెలల్లో అందుబాటులోకి రానున్న పర్యాటక ప్రాజెక్టులు
- మీడియాతో వీఎంఆర్‌డీఏ కమిషనర్ మల్లికార్జున



మాట్లాడుతున్న మెట్రోపాలిటన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున

విశాఖ సిటీ: మాస్టర్‌ప్లాన్ రోడ్లు.. సెంటు స్థలాల లేఅవుట్లు.. జగనన్న ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్‌లు.. ఇలా ఒకవైపు ప్రజావసరాలకు అనువైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్మాణాలు.. కైలాసగిరి, తెన్నేటి పార్కుల పునరుద్ధరణ.. సీ హారియర్ మ్యూజియం.. హెల్త్ ఎరీనా జాగింగ్ ట్రాక్.. కొండకర్ల ఆవలో ఫ్లోటింగ్ జెట్టీ.. మరోవైపు పర్యాటకులను ఆకట్టుకొనే ఇలాంటి ప్రాజెక్టులతో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) విశాఖ ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోంది. సుందర విశాఖను పర్యాటకులకు స్వర్గధామంగా మలిచేందుకు మరిన్ని బృహత్తర ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. వీఎంఆర్‌డీఏ గత ఏడాది కాలంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటి ప్రగతి, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులపై వీఎంఆర్‌డీఏ కమిషనర్, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శుక్రవారం చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగిన మీడియా సమావేశంలో వివరించారు. వీఎంఆర్‌డీఏకు గత ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 31వ తేదీ వరకు రూ.161 కోట్లు ఆదాయం రాగా.. రూ.215 కోట్ల వ్యయం జరిగినట్లు వెల్లడించారు. సెంటు స్థలాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం బల్క్ ల్యాండ్ ప్రతిపాదనకు అంగీకారం తెలిపిందని, వాటి వేలం ద్వారా సంస్థకు ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, సెక్రటరీ కీర్తి, సీఈ శివప్రసాద్‌రాజు, డీఎఫ్‌వో శాంతిస్వరూప్, ఈఈలు భవానీప్రసాద్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

**కైలాసగిరిపై సరికొత్త ప్రాజెక్టులు**

- పర్యాటకులను మరింత ఆకట్టుకొనే తరహాలో కైలాసగిరిపై గ్లాస్ స్కై వాక్ బ్రిడ్జ్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆరు నెలల్లో దీని నిర్మాణం పూర్తిచేయాలన్న లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.
- జిప్‌లైన్, స్కై సైక్లింగ్ సౌకర్యాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియను చేపట్టారు. రెండు నెలల్లోనే వీటిని ఏర్పాటు చేయనున్నారు.
- కైలాసగిరిపై 1.99 ఎకరాల్లో పీపీపీ విధానంలో రూ.18 కోట్లతో నేచర్ కాటేజీలు, రివాల్వింగ్ రెస్టారెంట్, బీచ్ వ్యూ కేఫ్ నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఏడాదిన్నరలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.
- కైలాసగిరిపై రూ.4.69 కోట్ల అంచనా వ్యయంతో సైన్స్ మ్యూజియం నిర్మాణానికి రెండు రోజుల క్రితమే శంకుస్థాపన చేశారు.
- అలాగే కొండపై డ్యాషింగ్ కార్, 12డీ థియేటర్, ఫ్లాష్ టవర్ ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేశారు.

**ఫన్ ప్రాజెక్టులు.. స్టార్ హోటల్..**

- పిల్లల కోసమే ప్రత్యేకంగా వైశాఖి జల ఉద్యానవనంలో 3.48 ఎకరాల్లో పీపీపీ విధానంలో రూ.40 కోట్ల అంచనా వ్యయంతో అమ్యూజ్‌మెంట్ అండ్ ఫన్ జోన్ ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానించారు.
- తెన్నేటి పార్కు బీచ్‌లో డిజైన్-ఇన్వెస్ట్-ఇన్‌స్టాల్‌మెంట్-ఆపరేషన్ విధానంలో ఫ్లోటింగ్ బ్రిడ్జ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

**రూ.58.74 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి**

- విశాఖలో రూ.58.74 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- రూ.12 కోట్లతో లా కాలేజీ హైవే నుంచి పెబెల్ బీచ్ హౌసింగ్ వరకు ఫుట్‌పాత్, గ్రీనరీ, రూ.3.22 కోట్లతో విజయనగరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ జంక్షన్ నుంచి కేఏ పేట మీదుగా పాల్ నగర్ జంక్షన్ వరకు రోడ్డు, రూ.9.7 కోట్లతో సబ్బవరం నుంచి గుల్లేపల్లికి, రూ.3.52 కోట్లతో యలమంచిలి రైల్వే స్టేషన్ నుంచి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు, రూ.7 కోట్లతో మారికవలస జంక్షన్ నుంచి బీచ్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులు దాదాపుగా తుది దశకు చేరుకున్నాయి.


రైతుల శ్రేయస్సు కోసం మార్కెట్ కమిటీ 8లో


# మాదకద్రవ్యాల కట్టడికి కఠిన చర్యలు



జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

- కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి
- గత ఏడాది రూ.1.70 కోట్ల గంజాయి స్వాధీనం : ఎస్పీ మురళీకృష్ణ

తుమ్మపాల: మాదకద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల కట్టడికి కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నగదు, మద్యం, ఉచిత కానుకలతో పాటు మాదకద్రవ్యాల కట్టడికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర శాఖలు సమన్వయంతో పని చేసి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరింత సమర్థంగా పనిచేసి, గంజాయి రవాణాను అరికట్టేందుకు వివిధ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల గురించి స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు పోలీసులు, మహిళ సంరక్షణ కార్యదర్శులు అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు ప్రధానమైన రవాణా మార్గాలు గుర్తించి నాలుగు శాశ్వత చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహన తనిఖీలు జరుపుతున్నామన్నారు. అక్కడ సీసీ టీవీ కెమెరాలను జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి, నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్టు చెప్పారు. గంజాయి రవాణా మార్గాల్లో 11 డైనమిక్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తరచూ గంజాయి రవాణా నేరాలకు పాల్పడుతున్న 27 మందిని గుర్తించి, వారిలో ఏడుగురిపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు. ఈ నేరాలకు పాల్పడుతున్న నిందితులు నివాసముంటున్న 63 గ్రామాలను గుర్తించి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 241 మందిపై హిస్టరీ షీట్‌లను తెరినట్టు తెలిపారు. గంజాయి సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 14500తో పాటు, కళాశాల వద్ద 138 బోర్డులను, 17 జంక్షన్ల వద్ద పెద్ద హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. మండల, గ్రామ స్థాయిలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి వ్యాపారం చేస్తున్న ఇద్దరి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారికి కౌన్సెలింగ్, చికిత్స నిర్వహించేందుకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో 15 బెడ్‌లు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

గత ఏడాది నమోదైన 207 కేసుల్లో 879 నిందితులను గుర్తించి, 581 మందిని అరెస్టు చేసినట్టు ఎస్పీ తెలిపారు. రూ.1.70 కోట్ల విలువ చేసే 8,280 కిలోల గంజాయి, 106 వాహనాలు, 364 మొబైల్ ఫోన్లు, రూ.1,88,147 నగదు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ ఆర్.ఎస్.వి.ప్రసాద్, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్, నర్సీపట్నం అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, కోస్ట్ గార్డు కమాండెంట్ గోవింద్ సరోన్, డీఆర్వో బి.దయానిధి, నర్సీపట్నం ఆర్డీవో హెచ్. వి.జయరాం, డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్, వ్యవసాయ శాఖ జేడీ మోహనరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అజయ్‌బాబు, అనకాపల్లి డీఎస్పీ వి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు ఐదేళ్లలో రూ.27.11 కోట్ల పరిహారం

- ప్రమాదాలకు బాధ్యత విద్యుత్ సంస్థలదేనని స్పష్టం చేసిన ఏపీఈఆర్సీ

సాక్షి, విశాఖపట్నం: విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపులో అనుసరిస్తున్న నిబంధనల విషయంలో వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కొత్త నిబంధనలను నిర్దేశిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గత నెలలో విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో సవరించిన (ఏపీఈఆర్సీ) రెగ్యులేషన్ నిబంధనల ప్రకారం విద్యుత్ ప్రమాదం ఎలా జరిగినా.. దానికి కారకులు ఎవరైనప్పటికీ బాధితులకు సంబంధిత విద్యుత్ సంస్థలే పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి స్పష్టం చేసింది. వినియోగదారుల నివాస సముదాయాల్లోనూ, విద్యుత్‌ను వినియోగించే ప్రతిచోటా ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కచ్చితంగా తనిఖీ చేసి, ఎక్కడా ఎలాంటి లోపం లేదని నిర్ధారించుకున్న తరువాతే అనుమతినివ్వాలని ఆదేశాలిచ్చింది. అదేవిధంగా విద్యుత్ సంస్థలు పరిహారం చెల్లింపు విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఏపీఈఆర్సీ సూచించింది. ఈ ఆదేశాలు తక్షణమే రాష్ట్రమంతటా అమలులోకి వస్తాయని ఏపీఈఆర్సీ స్పష్టం చేసింది. విద్యుత్ వ్యవస్థ కారణంగా విద్యుదాఘాతానికి గురైన బాధితులకు ఈపీడీసీఎల్ సంస్థ సకాలంలో పరిహారం చెల్లిస్తోందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాల కారణంగా జంతువులు గాని, మనుషులు గాని మరణించినా, వికలాంగులైనా ప్రమాదానికి గల కారణాలను సంస్థ విచారించి తప్పిదం ఉన్నట్లు తేలితే బాధితులకు నష్ట పరిహారాన్ని నిబంధనల మేరకు ఏపీఈపీడీసీఎల్ ఎప్పటికప్పుడు చెల్లిస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో ఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్లలో విద్యుదాఘాతానికి గురైన బాధితులకు సంస్థ చెల్లించిన నష్ట పరిహారం వివరాలను ఆయన ప్రకటించారు. ఏపీఈఆర్సీ నిర్దేశించిన నిబంధనల మేరకు సంస్థ విచారణ అనంతరం 2018 నుంచి 2023 వరకు విద్యుత్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మనుషులు, జంతువులు, గాయపడిన వారికి మొత్తంగా 931 మంది ప్రమాద బాధితులకు రూ.27.11 కోట్ల పరిహారాన్ని ఈపీడీసీఎల్ చెల్లించినట్లు తెలిపారు. ఇందులో 475 మందికి రూ.24.13 కోట్లు, 456 మంది జంతువుల యజమానులకు రూ.2.98 కోట్ల పరిహారాన్ని అందజేసినట్లు సీఎండీ పృథ్వీతేజ్ వివరించారు.

# మరో 1,856 మందికి రూ.2.64 కోట్ల లబ్ధి

- కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, కరణం ధర్మశ్రీ

తుమ్మపాల: అర్హత ఉండి వివిధ కారణాలతో పథకాలందని జిల్లాలో 1,856 మందికి ప్రభుత్వం రూ.2.64 కోట్లు మంజూరు చేసినట్టు కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి తెలిపారు. నవరత్నాలు-ద్వైవార్షిక కార్యక్రమం ద్వారా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ చేశారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో పథకాలు అందిస్తోందన్నారు. అర్హత ఉండి ఏ కారణంచేతైనా లబ్ధి చేకూరని వారు వెంటనే గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి, ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఏడాదిలో రెండు సార్లు ఇలా మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు 3,419 మంది లబ్ధిదారులకు బియ్యం కార్డులు అందజేశారు.

**ద్వైవార్షిక కార్యక్రమంలో లబ్ధిదారుల వివరాలు..**

ఈబీసీ నేస్తం 57 మందికి రూ.8,55,000, అమ్మఒడి 797 మంది లబ్ధిదారులకు రూ.1,12,89,596, చేదోడు 546 మందికి రూ. 54,60,000, కల్యాణమస్తు కింద 70 మందికి రూ.46,05,000, మత్స్యకార భరోసా 171 మందికి రూ.17,10,000, నేతన్న నేస్తం ఒక లబ్ధిదారునికి రూ.24,000, వాహన మిత్ర 145 మందికి రూ. 14,50,000, కాపు నేస్తం 69 మందికి రూ.10,35,000 మొత్తం 1,856 మందికి వివిధ పథకాలలో రూ.2,64,28,596 మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, డీఆర్డీఏ పీడీ శచీదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,ఇ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రగతి వీచిక

- సీఎం వైఎస్ జగన్ పాలనలో గ్రామాలు కళకళ
- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు
- రూ 10.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం



మాడుగులలో పి.ఆర్. అతిథి గృహాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి



మాడుగులలో కోల్డ్‌స్టోరేజ్‌ను ప్రారంభించిన అనంతరం ఎంపీ సత్యవతితో కలిసి డిప్యూటీ సీఎం ముత్యాలునాయుడు

మాడుగుల: ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కళ్లకు కనిపిస్తోందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పల్లెవాసులు ఆనందంగా ఉన్నారని డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలో వీరవల్లి, పోతనపూడి, జి.అగ్రహారం, ఘాట్ రోడ్డు జంక్షన్, సురవరం, సాగరం కాలనీ, ఎం.కోడూరు, మాడుగుల గ్రామాల్లో రూ.10 కోట్ల 2 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న 15 అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. పల్లెలు పట్టణాలుగా ఎదుగుతున్నాయని, ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం అభివృద్ధికి సంకేతమన్నారు. వీరవల్లి పెట్రోల్ బంకు నుంచి బంగారుమెట్ట వెళ్లే రోడ్డు, పోతనపూడిలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. జి.అగ్రహారంలో రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఘాట్‌రోడ్డు జంక్షన్-కింతలి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సురవరంలో ఆర్బీకేను ప్రారంభించారు. రూ.4 కోట్ల వ్యయంతో పాడేరు ఆర్ అండ్ బీ రహదారి నుంచి డి.గోటివాడ వెళ్లే రహదారి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఎం.కోడూరులో రూ.కోటితో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. దీంతోపాటు రూ.10 లక్షలతో ఆధునికీకరించిన పశువైద్యశాల, హోమియో వైద్యశాలలను, మాడుగుల దేవి ఆలయం నుంచి మోదమాంబ కాలనీ వరకు ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, మాడుగుల నుంచి కె.ఎల్.బి.పట్నం వరకు పూర్తయిన రహదారిని ప్రారంభించారు. గణేశ్ కాలనీ, హైస్కూలు కాలనీల్లో సీసీ రహదార్లు, డ్రైనేజీలను ప్రారంభించి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం మాడుగుల తాచేరు నది వద్ద రూ.కోటి 40 లక్షలతో సర్వాంగ సుందరంగా నిర్మించిన పంచాయతీరాజ్ వసతి గృహాన్ని ఎంపీ బి.వి.సత్యవతితో కలిసి ప్రారంభించారు. మాడుగుల గ్రామంలో డిప్యూటీ సీఎంకు మహిళలు, గ్రామస్తులు, అభిమానులు కోలాటం ఆడుతూ పువ్వులు జల్లి ఘన స్వాగతం పలికారు.

**రాష్ట్రంలో తొలి కోల్డ్ స్టోరేజ్ మాడుగులలో ఏర్పాటు**

రాష్ట్రంలో ప్రప్రథమంగా రైతులు, చిరు వ్యాపారులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి అన్నారు. ఏజెన్సీకి ముఖద్వారంగా వున్న మాడుగులలో కోటి రూపాయల వ్యయంతో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాన్ని చేపట్టడం వల్ల ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అంతకుముందు పీఆర్ అతిథిగృహంలో దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీలు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, కొత్తపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఉపాధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సీఈవో ఎం.పోలినాయుడు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీలు పోలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కోరుకొండ చెల్లంనాయుడు, ఎంపీడీవో మీనాకుమారి, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా రైళ్ల రాకపోకలు

అల్లిపురం: లింక్ రైళ్ల ఆలస్యంతో పలు రైళ్ల ఆలస్యంగా నడుస్తున్నాయి. బెంగళూరు–హౌరా సూపర్‌ఫాస్ట్ (12 864) శుక్రవారం 10.35 గంటలకు బయలుదేరాల్సి ఉండగా.. మధ్యాహ్నం 12.30 గంటలకు, చెన్నై సెంట్రల్–భువనేశ్వర్ సూపర్ ఫాస్ట్ (12839) ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌లో ఉదయం 10 గంటలకు బయలుదేరాల్సి ఉండగా 11.30 గంటలకు బయలుదేరాయి.



## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా – 530002. Ph : 0891-2500458, Email : sbi.05016@sbi.co.in

### (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (సెక్షన్ 13(4)ప్రకారం) (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను/హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు చట్టములోని నిబంధనలు 8తో చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తులపై తేది:03-01-2024న స్వాధీనత తీసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా క్రింద పేర్కొనబడిన బాకీ మొత్తముకు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, విశాఖపట్నం వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

SARFAESI చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించవలసినదిగా శ్రద్ధ వహించవలెను.

1 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : మెస్సర్స్ దుర్గా ఇంజనీరింగ్ సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి పల్లా పద్మావతి, భర్త : పల్లా వెంకట అర్జున రావు, డి.నెం.57-3-3, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా మరియు హామీదారులు : 1) శ్రీమతి పల్లా పద్మావతి, భర్త : పల్లా వెంకట అర్జున రావు, డి.నెం.57-3-3, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా, 2) శ్రీ పల్లా లక్ష్మి విజయ సందీప్, తండ్రి : పల్లా వెంకట అర్జున రావు, డి.నెం.57-3-3, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా, 3) శ్రీ పల్లా దుర్గా వెంకట సతీష్, తండ్రి : పల్లా వెంకట అర్జున రావు, డి.నెం.57-3-3, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా, 4) శ్రీ పల్లా దివ్య మణికంఠ స్వరూప్, తండ్రి : పల్లా వెంకట అర్జున రావు, డి.నెం.57-3-3, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా (MSME-CC-SMART A/C NO: 62120429781, CCECL NO:39321078282, GECL NO:39564185219, FITL NO:40258228989, WCTL NO:40258299621)

బి) బకాయిపడిన సొమ్ము : తేది.06-04-2023 నాటికి రూ.63,69,719/- (అక్షరాల అరవై మూడు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.07-04-2023 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.

సి) డిమాండ్ నోటీసు తేది : 06-04-2023 స్వాధీనత తేది : 03-01-2024

డి) స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, జివిఎంసి పరిధి మరియు ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, మాధవధార గ్రామం, ఎస్.నెం.33/2ఎ, నరసింహ నగర్, సీతమ్మ గార్డెన్స్ వద్ద నెం.39-24-17/6 మరియు 39-24-17/6/1లతో క్రింది మరియు మొదటి అంతస్తులు కలిగిన ప్లాట్ నెం.2 దక్షిణ భాగంలో 213 చ॥గ॥లు లేదా 178.095 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.149/1995, తేది.10.02.1995 ప్రకారం శ్రీ పల్లా వెంకట అర్జునరావు గారికి చెందినది. స్థలం హద్దులు: తూర్పు: కాంపౌండ్ వాల్, దక్షిణం: సనపాల సత్యవతి గారి స్థలం, పడమర: 25 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సూరెల కన్నమ్మ గారికి అమ్మిన స్థలం.

మునుపటి SARFAESI 13(4) నోటీసు ఉపసంహరించబడినది.

2 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : యూనిట్ : మెస్సర్స్ సచిత్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ దంతులూరి సురేష్ రాజు, తండ్రి : డి. వరహాల రాజు, సర్వే నెం.160/8, వెంకటాపురం (గ్రామం మరియు పంచాయితీ), మునగపాక మండలం, అనకాపల్లి, పరవాడ రాంకీ SEZ సమీపాన, విశాఖపట్నం జిల్లా – 531021. శ్రీ దంతులూరి సురేష్ రాజు, తండ్రి : డి. వరహాల రాజు, ఇ.నెం.1-161/1బి, రాంబిల్లి మండలం, రాంబిల్లి, విశాఖపట్నం జిల్లా – 531061 (MSME CC USUAL CREDIT A/C NO: 37259061556,MSME FITL A/C NO:40258223742, MSME WCTL A/C NO:40258296824, MSME TL A/C NO:36966393122)

బి) బకాయిపడిన సొమ్ము : తేది.12-09-2023 నాటికి రూ.66,51,731/- (అక్షరాల అరవై ఆరు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.13-09-2023 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.

సి) డిమాండ్ నోటీసు తేది : 12-09-2023 స్వాధీనత తేది : 03-01-2024

డి) స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం, అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మునగపాక మండలం, వెంకటాపురం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.160/8 లోని ఎ.0.16 సెంట్లు (607.05 చ॥మీ॥లు) విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4577/2015, తేది.27.07.2015 ప్రకారం శ్రీ దంతులూరి సురేష్ రాజు, తండ్రి : డి. వరహాలరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు: తూర్పు: సప్పంగి ముత్యాలు గారి భూమి, దక్షిణం: బండి దారి, పడమర: కుందారపు రమణమ్మ గారి భూమి, ఉత్తరం: దెబ్బ సూరరాజు గారి భూమి.

మునుపటి SARFAESI 13(4) నోటీసు ఉపసంహరించబడినది.

తేది : 03-01-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రైతుల శ్రేయస్సు కోసం మార్కెట్ కమిటీ

- మాడుగుల ఏఎంసీ ప్రమాణ స్వీకారంలో డిప్యూటీ సీఎం బూడి, ఎంపీ సత్యవతి



కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావును సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం బూడి, ఎంపీ సత్యవతి

మాడుగుల రూరల్: నియోజకవర్గంలో సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో కమిటీ నూతన చైర్మన్ శానాపతి కొండలరావును ఎంపీ సత్యవతితో కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన కమిటీ రైతుల శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. కమిటీ చైర్మన్ కొండలరావు మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం మాడుగులలో కమిటీ ఏర్పాటు చేయడం వల్ల ఎంతో లాభం చేకూరుతుందన్నారు. అనంతరం 15 మంది సభ్యులతో కార్యదర్శి విజయబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీలు టి.వి.రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాసరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు, కె.జె.పురం సర్పంచ్ జామి రమణబాబు, ఆడారి కన్నారావు, కాళ్ల రాము, మళ్ల కన్నబాబు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



డిప్యూటీ సీఎం బూడికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

దేవరాపల్లి: తారువ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర మోనటరింగ్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను కలిసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బూరె బాబూరావు, ముక్కముళ్ల పుల్లారెడ్డి, అల్లు లావణ్యకుమార్, లంకిరెడ్డి మనోహర్‌రెడ్డి, టి. లక్ష్మి నర్సింహులు తదితరులు ఉన్నారు. తమపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించిన సీఎం జగన్, డిప్యూటీ సీఎం బూడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డిప్యూటీ సీఎం వారికి సూచించారు.

# పీఏసీఎస్ పెట్రోలు బంకు ప్రారంభం



పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న కోలా గురువులు, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, చిక్కాల రామారావు

పాయకరావుపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పాయకరావుపేట పీఏసీఎస్ సొంతంగా మంగవరం గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించిన హెచ్‌పీ పెట్రోల్ బంకును శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు నిర్మించడం వల్ల చుట్టుపక్కల గ్రామస్తులకు పెట్రోల్ సమస్య తీరనుందన్నారు. పీఏసీఎస్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, డీసీసీబీ సీఈవో డి.వి.ఎస్ వర్మ, బీఎం లీలా శివజ్యోతి, పర్సన్ ఇన్‌చార్జి కేకేఆర్ఎస్ సుందరీలత, సర్పంచ్ వంగలపూడి సరస్వతి రామారావు, ఎంపీటీసీ గూటూరు విజయలక్ష్మి రామగోవిందు, ఆప్కాబ్ అధికారులు జీవీఎస్ ఎస్ రాజు, పీఏసీఎస్ సీఈవో సినపాత్రుని నాగభూషణం, డైరెక్టర్లు అల్లు చంటిబాబు, డి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఐదుగురు గంజాయి నిందితుల అరెస్టు

- ఒకరి పరారీ
- 34 కిలోల గంజాయి, పల్సర్ బైక్, స్కూటీ స్వాధీనం



గంజాయితో పట్టుబడ్డ నిందితులతో పోలీసులు

రోలుగుంట: గంజాయి తరలిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసినట్టు ఎస్సై సరేష్ శుక్రవారం తెలిపారు. వారి నుంచి 34 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, పల్సర్ బైక్, స్కూటీ సీజ్ చేశామన్నారు. ముందస్తు సమాచారంతో తన సిబ్బందితో కలసి మండలంలోని బీబీపట్నం గ్రామ సరిహద్దులో గురువారం రాత్రి దాడులు చేశామన్నారు. ఈ దాడిలో రోలుగుంట మండలం రత్నంపేటకు చెందిన వ్యక్తి, బీబీపట్నం గ్రామానికి చెందిన ఇద్దరు, గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు పట్టుబడ్డారన్నారు. వారిని రిమాండుకు తరలించామన్నారు. పరారైన మరో వ్యక్తి కోసం గాలిస్తున్నామని వివరించారు.

# పాత్రికేయుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం



జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

తుమ్మపాల: జిల్లాలో అర్హులైన విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనను సరించి అర్హులైన వారి ఆధారంగా ప్రభుత్వ స్థలాలు వివరాలను అధికారులు వేగంగా గుర్తించాలని ఆదేశించారు. ఇప్పటికే పరిశీలించిన దరఖాస్తులు, రాబోయే వాటితో కలిసి మొత్తం అర్హుల జాబితాను తయారు చేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే ఇంద్రావతిని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జర్నలిస్టులకు సూచించారు. ఎటువంటి అభ్యంతరాలు లేని అవసరమైన భూమిని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం, కమిటీ సభ్యులు బి.లోవరాజు, జోగినాయుడు, స్వామినాయుడు, డీఐపీఆర్వో కె.ఇంద్రావతి, డీపీఆర్వో డి.సాయిబాబా, సమాచార ఇంజనీర్ ఎ.రామకృష్ణ పాల్గొన్నారు.

# మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

- 99 మద్యం సీసాలు, 3 లీటర్ల సారా పట్టివేత



మద్యం సీసాలను చూపిస్తున్న ఎస్ఐ ఈశ్వరరావు

బుచ్చెయ్యపేట: మండలంలో రెండు గ్రామాల్లో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని, సారా అమ్ముతున్న మరొకరిని పట్టుకుని చోడవరం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ డి. ఈశ్వరరావు తెలిపారు. శుక్రవారం వడ్డాది జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా, గ్రామానికి చెందిన జి. అప్పారావు తన ద్విచక్ర వాహనంపై మద్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఇతని వద్ద 93 క్వార్టర్ బాటిళ్లు, 6 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. చింతపాకలో సారా విక్రేత ఎస్. మత్స్యరాజును అదుపులోకి తీసుకుని, మూడు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. వడ్డాదిలో అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరును పట్టుకుని రూ. 10 వేల అపరాధ రుసుం విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

### 20 లీటర్ల సారాతో వ్యక్తి..



సారా క్యాన్ చూపుతున్న ఎస్ఐ ఉమామహేశ్వరరావు

రావికమతం: మండలంలోని పిల్లవానిపాలెం గ్రామానికి చెందినబుదిరెడ్ల శివను అరెస్ట్ చేశామని ఎస్ఐ ఉమామహేశ్వరరావు శుక్రవారం తెలిపారు. గ్రామంలో సారా విక్రయిస్తున్నట్టు ముందస్తు సమాచారం అందడంతో సిబ్బందితో సహా దాడి చేశామన్నారు. అతడి నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేశామన్నారు.

# 123 కిలోల గంజాయి పట్టివేత

పద్మనాభం: ఒడిశా రాష్ట్రం చిత్రకొండ నుంచి కారులో విశాఖపట్నం తరలిస్తున్న రూ.6లక్షలు విలువ చేసే 123 కిలోల గంజాయిని శుక్రవారం విజయానందపురం జంక్షన్‌లో పట్టుకున్నారు. సీఐ ఎన్.సన్యాసినాయుడు వివరాల ప్రకారం.. అరకు సమీపంలోని పద్మాపురానికి చెందిన కొర్రా గోపాల్, జటా్నయక్ రవి నాయక్, హుకుంపేట మండలం గన్నేరుపుట్టుకు చెందిన పంగి వర ప్రసాద్, డంబ్రిగుడ మండలం పిట్టగుడకు చెందిన బురిడి రామకృష్ణ, ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు సమీపంలోని పాడువకు చెందిన పింకు బొర మారుతి.. కారులో విశాఖపట్నానికి గంజాయి రవాణా చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్, పద్మనాభం పోలీసులు విజయానందపురం లేఅవుట్ వద్ద వీరిని పట్టుకున్నారు.


# వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: నాతవరం మండలం మాధవనగరం గ్రామానికి చెందిన టీడీపీ శ్రేణులు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో గ్రామ క్రియాశీలక నాయకుడు కోమర్తి సుబ్బారావు, కోమర్తి మల్లేష్‌తోపాటు 18 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. రహదారి, తాగునీటి సౌకర్యం కల్పించాలని వారంతా కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, మండల బూత్ కన్వీనర్ సిద్ధాబత్తుల రమణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పెంకే రాజు, వైస్ ఎంపీపీ పైల సునీల్, నూకరాజు పాల్గొన్నారు.

# ధనుర్మాస భోజన కార్యక్రమం ప్రారంభం



నూకాంబిక ఆలయంలో ధనుర్మాస భోజనం చేస్తున్న భక్తులు

అనకాపల్లి: స్థానిక గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున ధనుర్మాస భోజన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ధనుర్మాసాన్ని పురస్కరించుకుని మూడు లేదా నాలుగో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని 15 సంవత్సరాలుగా చేపడుతున్నట్లు తెలిపారు. పలు దేవాలయాల్లో మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తే, ఇక్కడ తెల్లవారు ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారన్నారు. అంతకుముందు ఆదిబాబు అమావాస్య యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి బాలాలయంలో పంచామృత అభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, ధర్మకర్తలు కొండూరు రవీంద్రనాథ్, పీలా లక్ష్మీశ్రీనివాసరావు, బుద్ద నర్సింగరావు, ఆడారి ఉమాశ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మళ్లవరపు ఈశ్వరరావు, అర్చకులు యనమండ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

Rc.No.338/2022/B/Dt.5-1-2024

O/o the Revenue Divisional Officer,
Anakapalli

**Form-7**
**NOTIFICATION OFDRAFT LAND POOLINGSCHEME CALLING F O R OBJECTIONS /SUGGESTIONS**

Whereas finalized/modified area of the land pooling is published on 19.09.2022 for preparation of draft Land Pooling Scheme in Adduru village, a final base map is prepared along with area statements and ownership status in the LPS area duly giving notice to Revenue Department and landowner to participate.

The draft LPS containing Land owner ship particulars, Land use break up, re-constitution of plots, method of re-allotment, plots/ land allocation to Authority/Land owners, land allocations for various purposes, land use etc. is made and having the approval of the Authority, Notification of the Draft LPS u/s.30(2) of the APMRDA Act, 2016 is hereby issued calling for objections/suggestions from the land owners within 30days of the publication of the Notification.

The detailed draft LPS along with map is kept in the office of the Revenue Divisional Office/ Metropolitan Commissioner, VMRDA as well as its official website and may be inspected on any working day during office hours.

By virtue of this publication of draft LPS, all the lands for purpose of laying roads, drainage, lighting, water supply and other utilities are liable to be vested absolutely in the Authority free from all encumbrances without affecting any rights of the assignees and illegal occupants are liable to be summarily evicted to enforce the scheme.

The survey number wise list of assignees covered by the Land Pooling Scheme is made available in the Village Secretariat, Adduru; Tahsildar Office, MPDO Office, Sub-Registrar Office, Chodavaram; RDO Office, Anakapalli; VMRDA office, Visakhapatnam; Collector's office, Anakapalli and District Registrar Office, Stamps & Registrations, Anakapalli and also uploaded the website of VMRDA.

Annexure to Form - 7
SURVEY NUMBER WISE AND ASSIGNEE WISE LAND DETAILS

Mandal : Chodavaram Village : Adduru

| Government Land | | | | Assigned Land | | | | | | | | |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| | | | | | | | | | Proposed reconstituted plots for allocation | | | |
| Sl. No. | Sub Div No. | Extent Ac. Cts | Classification | Sy. No. | Sub Division No. | Extent | Name of the Assignee | Eligibility Sq. Yds | Zone No. | Sector No. | Plot No. | Extent Sq. Yds |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 1 | 233-7 | 4.40 | D-patta | 233 | 7 | 4.40 | Nagireddy Krishna | 3960 | - | - | 180, 192 to 197 & 212 to 219 | 4860 |
| 2 | 233-8 | 1.00 | D-patta | 233 | 8 | 1.00 | Nagireddy Krishna | 900 | - | - | | |
| 3 | 233-10 | 1.00 | D-patta | 233 | 10 | 1.00 | Nagireddy Venkata Ramana | 900 | - | - | 228 to 235 & 181 to 191 | 4167 |
| 4 | 233-12 | 3.63 | D-patta | 233 | 12 | 3.63 | Nagireddy Venkata Ramana | 3267 | - | - | | |
| 5 | 233-13,9 | 0.97 | D-patta | 233 | 9,13 | 0.97 | Dasari Naidu | 2655 | - | - | 169to 178 | 2655 |
| 6 | 233-1p | 5.86 | D-patta | 233 | 1P (15) 1P (26) | 5.86 | Pothala Satyavathi | 5274 | - | - | 220 (46 Sq. Yds).179, 168 to 168, 198 to 211, 221 to 223 | 5274 |
| 7 | 233-1p | 1.15 | D-patta | 233 | 1P(16) | 1.15 | Chiriki Nagamani | 1035 | - | - | 220 (154 Sq. Yds) & 224 to 227 | 1035 |

A.G.Chinni Krishna
Revenue Divisional Officer, Anakapalli &
Competent Authority for Land Pooling.

## క్లుప్తంగా

### నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

అనకాపల్లి : పిసినికాడ గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ బీవీ సత్యవతి, అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ విచ్చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

### లారీ డ్రైవర్ల ఆందోళన



జాతీయ రహదారిపై బాటజంగాలపాలెం టోల్‌గేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న డ్రైవర్లు

సబ్బవరం: ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సబ్బవరంలోని బాటజంగాలపాలెం టోలుగేట్ వద్ద జయహో రథసారథి డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు ఆర్. ముత్యాలనాయుడు, పూడి అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. రూ.7 లక్షల జరిమానా లేదా 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు

అనకాపల్లి : నిరుద్యోగ యువతీ యువకులు ఇష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని రాంభీ ఫౌండేషన్ ప్రతినిధులు వై.మద్దిలేటి రెడ్డి, కె.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డు హిమశేఖర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎస్ఎస్‌సీ జీడీ ఉద్యోగులకు ఉచిత శిక్షణ ఎంపికకు శుక్రవారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు, మూడు నెలల్లో ఎస్ఎస్‌సీలో పోస్టులు భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందన్నారు. పరీక్షలు రాసే నిరుద్యోగులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పెదపరిమి లేదా హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ, భోజనం, వసతి కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఎస్ఎస్‌సీ జీడీ పరీక్షల మోడల్ పేపర్ బుక్‌లెట్ ఆవిష్కరించారు. పరవస్తు క్రియేషన్ ఫౌండేషన్ సభ్యులు, హిమశేఖర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె.జనార్దన్, పరీక్ష నిర్వాహకులు కొయిలాడ రామ్మోహన్, పరమేష్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

### అనకాపల్లి సినిమాలు

| | | |
|---|---|---|
| బబుల్ గమ్ | : | రాజా |
| కపాలదేవి | : | సత్యనారాయణస్క్రీన్-1 |
| దీనమ్మ జీవితం | : | సత్యనారాయణస్క్రీన్-2 |
| డెవిల్ | : | షిర్డిసాయి |
| సలార్ | : | పర్తిసాయి |
| రాఘవరెడ్డి | : | వెంకటేశ్వర |
| తికమక తాండ | : | శ్రీసత్య |
| సలార్ | : | రామచంద్ర |

### బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శుక్రవారం 6,741 బెల్లం దిమ్మలు వచ్చాయి.

| దిమ్మల రకం | కనిష్ట ధర | గరిష్ట ధర |
|---|---|---|
| స్పెషల్ రకం | 4,100 | 4,800 |
| మొదటి రకం | 4,100 | 4,630 |
| రెండో రకం | 3,760 | 4,440 |
| మూడోరకం | 3,450 | 3,740 |

### రక్త నిల్వలు

అనకాపల్లి : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 48 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. 'ఎ'పాజిటివ్-4 యూనిట్లు, 'బి' పాజిటివ్-15 యూనిట్లు, 'బి' పాజిటివ్-24 యూనిట్లు, 'ఎబి' పాజిటివ్-5 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు. లోకేష్‌ను (9703619706) నంబరులో సంప్రదించవచ్చు.

### గ్యాస్ సమాచారం

అనకాపల్లి : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం 422 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 339 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (08924223595)లో సంప్రదించవచ్చు.



### ఆర్థిక భరోసా దక్కింది..



నా పేరు తణుకు పార్వతి. పట్టణంలో నాయుళ్లవీధిలో నివసిస్తున్నాను. నా భర్త మల్లేశ్వరరావు ఈ ఏడాది విజయదశమి రోజున అనారోగ్యంతో మృతి చెందాడు. ఒంటరి మహిళల పింఛన్‌కు దరఖాస్తు చేశాను. పింఛన్ మంజూరైంది. ఒక కుమార్తెకు వివాహం చేశాను. ప్రస్తుతం నేనొక్కర్తినే జీవించడానికి జగనన్న పింఛన్ భరోసా కల్పిస్తోంది.

### ఆనందంగా ఉంది..



నాపేరు బాదంపూడి ఈశ్వరమ్మ. నాది నర్సింగరావుపేట. నాలుగేళ్ల క్రితం నా భర్త నూకరాజుకు వృద్ధాప్య పింఛన్ వచ్చేది. ఏడుమాసాల క్రితం భర్త మృతి చెందడంతో ఒంటరినయ్యా. ప్రస్తుతం నాకు నూతంగా పింఛన్ మంజూరు కావడంతో ఆనందంగా ఉంది. నాకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారిద్దరికీ వివాహం చేశాను.



కొత్త పింఛన్ అందజేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

# పండగలా పింఛన్ల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



మాట్లాడుతున్న ఎంపీ బీవీ సత్యవతి



మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్

- జోన్ పరిధిలో కొత్తగా 152 మందికి పింఛన్ల అందజేత
- ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

అనకాపల్లి : వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర పింఛన్‌దారులు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి, ఇప్పుడిస్తున్న పింఛన్ కంటే మరింత ఎక్కువగా తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కోరారు. స్థానిక జీవీఎంసీ జోన్ కార్యాలయంలో కొత్తగా, పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ పరిధిలో కొత్తగా 152 మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని, 2014 టీడీపీ పాలనలో 600ల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఒక్కహామీ అమలు చేసింది లేదన్నారు. ప్రతి నెల జోన్ పరిధిలో రూ.3 కోట్ల వివిధ రకాలైన పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. 2019 ఎన్నికల సమయంలో రాష్ట్రంలో 34 వేల మంది పింఛన్‌దారులు ఉండేవారని, నేటి పాలనలో 66 వేల మందికి పింఛన్లు ఇస్తున్నామన్నా రు. పట్టణ పరిధిలో అర్హులైన లబ్దిదారులకు 2,744 టిడ్కో గృహాలు ఇవ్వగా, మండల పరిధిలో సుమారు 20 వేల మందికి జగనన్న కాలనీలు ఇవ్వగా, సుమారు 13 వేల మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీ బీవీ సత్యవతి మాట్లాడుతూ విద్య, వైద్యం రెండు నేత్రాలుగా పాలన సాగుతుందని, కరోనా వంటి విపత్తులో రాష్ట్రంలో పేదవాడు ఇబ్బంది పడకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అన్నారు. రూ.22.5కోట్లతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ తెల్లవారక ముందే అవ్వాతాతలకు పింఛన్లు అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం పెరిగిన పింఛన్లు మంత్రి, ఎంపీ, భరత్‌కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ సుర వెంకటరమణ, 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, ఏపీఐడబ్ల్యూ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, ఎన్టీఆర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జి.రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, దేవాలయాల చైర్మన్లు, జోన్ ఏపీడీ డి.కె.దొర, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షుడు కాంద్రేగుల విష్ణుమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల, వలంటీర్లు, వృద్ధులు పాల్గొన్నారు.



కొత్తూరులో వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న లక్ష్మి, జోసెఫ్

**కొత్తూరులో..**

అనకాపల్లి : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ ఎస్.లక్ష్మి అన్నారు. మండలంలో కొత్తూరు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభలో మాట్లాడారు. పంచాయతీ పరిధిలో అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపిస్తానని చెప్పారు. అంతకు ముందు గ్రామస్తుల నుంచి పలు వినతులు స్వీకరించి నూతనంగా మంజూరైన రూ. 3 వేల పింఛన్లు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి శివసత్యనారాయణ (జోసెఫ్), సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

### బీమా పాలసీదారు మరణిస్తే పరిహారం తల్లికి అందజేయాలి

విశాఖ లీగల్ : బీమా పాలసీ అమలులో ఉండగా పాలసీదారుడు మృతి చెందితే పరిహారాన్ని తల్లికి చెల్లించాలని విశాఖలోని వినియోగదారుల మండలి-1 అధ్యక్షురాలు డాక్టర్ గుడ్ల తనూజ తీర్పునిచ్చారు. బీమా సొమ్ము 24,08,432 రూపాయలతో పాటు, రూ.40 వేల పరిహారం, రూ.5 వేల ఖర్చులు చెల్లించాలని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం వైఎస్సార్ నగర్ ప్రాంతానికి చెందిన శెట్టి నూకేశ్వరరావు 2021 ఏప్రిల్‌లో మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ తీసుకున్నారు. అతనికి 2023 ఆగస్టులో పచ్చకామెర్లు వచ్చి మరణించారు. బీమా పాలసీ అమలులో ఉన్నందున తమ కుమారుడికి సంబంధించిన సొమ్మును ఇవ్వాలని మృతుడి తల్లి వినియోగదారుల మండలిని ఆశ్రయించారు. మృతుడిది ప్రమాదం, లేదా సహజ మరణం కానందున పాలసీ సొమ్ము ఇవ్వడానికి వీల్లేదని కంపెనీ స్పష్టం చేసింది. దీనిపై సమగ్ర విచారణ జరిపిన న్యాయమూర్తి మృతుడు మరణించిన సమయంలో పాలసీ అమల్లో ఉన్నందున బీమా సొమ్ము ఇవ్వాలని పేర్కొన్నారు.

### బెల్లం ఉత్పత్తులకు గిరాకీ

అనకాపల్లి : మారుతున్న కాలానిక అనుగుణంగా బెల్లంతో తయారు చేసే వివిధ రకాలైన వస్తువులకు గిరాకీ పెరుగుతుందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ పీవీకే జగన్నాథరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో పంటకోత అనంతర పరిశోధన స్థానంలో ఆత్మవారి సహకారంలో జిల్లాలో ఏడు గ్రామాల రైతులకు బెల్లంతో విలువ ఆధారిత ఉత్పత్తి తయారీ- వ్యాపార అవకాశాలు అనే అంశంపై మొదటి రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చెరకు ద్వారా బెల్లం తయారు చేసి రైతులు మార్కెట్‌కు తీసుకువెళ్లేవారని, కాలానుగుణంగా బెల్లంతో వివిధ రకాలైన విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసేందుకు శిక్షణ ఇస్తున్నారన్నారు. మొదటి రోజు శిక్షణలో 30 మంది రైతులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ పి.ఉమామహేశ్వరరావు, ఆత్మ పీడీ ఆశాదేవి, శాస్త్రవేత్త డి.ఆదిలక్ష్మి, మహిళా రైతులు పాల్గొన్నారు.

### ప్రత్యేక శ్రద్ధతోనే పిల్లల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న కాంద్రేగుల అప్పారావు

అనకాపల్లి : తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించినట్లయితే వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని గ్రామీణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు కాంద్రేగుల అప్పారావు అన్నారు. గవరపాలెం వి.వి.రమణ రైతుభారతి ఫంక్షన్ హాల్లో శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన వృద్ధుల చట్టాలను అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వేల్లో వృద్ధులకు రాయితీ కల్పించాలన్నారు. జిల్లాల్లో వృద్ధుల సమావేశాలకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎస్.రమేష్, పి.బాలాజీరావు, ఎస్.ఆదినారాయణరావు, పావాడ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక



విశ్రాంత ఆర్టీసీ నూతన కమిటీ సభ్యులు

అనకాపల్లి : విశ్రాంత ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా విత్తనాల పోతురాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎస్‌వీవీ సత్యనారాయణ, కోశాధికారిగా మామిడి విష్ణు, ఉపాధ్యక్షుడిగా బచ్చ సాయికృష్ణ, గునూరు సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా కొమ్మిరెడ్డి నర్సింగరావు, దాసరి, లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులుగా పినపాత్రుని సత్యారావు, కోట్ని ఎరకయ్య నాయుడు, వంగా వెంకట గణపతి రెడ్డి, ఎస్.పాపారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విత్తనాల పోతురాజు మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశం కల్పిస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని, ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.

### నేడు పింఛన్ల పంపిణీ



మళ్ల బుల్లిబాబు

కశింకోట : కశింకోటలో శనివారం ఉదయం 10 గంటలకు పెంచిన పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కశింకోట, వెదురుపర్తి గ్రామాలకు చెందిన సుమారు 3 వేల మంది లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తారన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్ష

అనకాపల్లి : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ డివిజన్ కార్యదర్శి కాసులమ్మ డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతం ఇవ్వాలని, విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామలక్ష్మి, అనురాధ, స్వప్న, స్వాతి, పైడితల్లి, రాములమ్మ, పావని, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తోనే సంక్షేమం



రేబాక సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దిలీప్‌కుమార్, మలసాల భరత్‌కుమార్



రేబాకలో జెండా ఆవిష్కరిస్తున్న భరత్‌కుమార్, దిలీప్‌కుమార్, సూరిబాబు

అనకాపల్లి : పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి బాటలో ప్రయాణిస్తున్నాయని ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ అన్నారు. మండలంలో రేబాక గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఎంపీపీ గొర్లి సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ నేతలు కల్లబొల్లి మాటలు చెప్పి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నాలుగన్నరేళ్ల పాలనలో గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజీ హెల్త్ క్లినిక్‌లు, జల్ జీవన్ మిషన్, జాతీయ రహదారులను కలుపుతా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత సీఎం జగనన్న ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భారత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని దేశంలో మిగిలిన 28 రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ఆయా ప్రాంతాల ప్రభుత్వ అధికారులతో పాటు, రాజకీయ నేతలు మన రాష్ట్రంలో పర్యటలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ గత పాలనతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణానికి చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, నేటి పాలనలో రహదారులు అభివృద్ధి చేస్తు రవాణా సౌకర్యం మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీడీవో కె.నరసింహారావు, పార్టీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నొట్ల వాసు, ఎంపీటీసీ మంత్రి సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ బంటు ఏడుకొండలు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, ప్రభుత్వశాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 'సురక్ష'తో ఆరోగ్య రక్ష



కశింకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న మలసాల భరత్‌కుమార్, నాయకులు



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి యశోద



రోగులను పరీక్షిస్తున్న వైద్య నిపుణురాలు ఆశ్మా అక్తర్

కశింకోట : స్థానిక డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష ఆదరణ లభించింది. 3వ సచివాలయం పరిధిలోని ప్రజలకు రెండో విడత జరిగిన శిబిరంలో సుమారు 254 మందికి వైద్య సేవలందించారు. వీరిలో 58 మందికి కంటి పరీక్షలు చేశారు. ముగ్గుర్ని కంటి ఆపరేషన్లకు సిఫారసు చేశారు. 244 మందికి బీపీ, సుగర్, రక్తహీనత, జ్వరం, మలేరియా, టైఫాయిడ్ తదితర పది రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక మహిళ వైద్య నిపుణురాలు వైద్యులు ఆశ్మా అక్తర్, పీహెచ్‌సీ వైద్యాధికారి యశోద, ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు గోపి, ఆప్తాలమిక్ సంధ్య, తదితరులు రోగులను పరీక్షించి ఉచిత మందులు అందించారు. అవసరమైన వారికి ఉన్నత వైద్యం కోసం అనకాపల్లి, విశాఖపట్నం వంటి ఆస్పత్రులకు సిఫార్సు చేశారు. గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం 9 మందికి ఈసీజీ పరీక్షలు చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రదర్శించి అవగాహన కలిగించారు. శిబిరాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, ఎంపీపీ కలగా లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు సందర్శించారు. సర్పంచ్ మంత్రి జయ రజని, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రి పీటర్ వైజ్‌మెన్, ఎంపీడీవో వి.వి. రవికుమార్, ఎంఈవో మూర్తి, హైస్కూలు హెచ్ఎం ఎంఆర్‌వీ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, జోనల్ ఇన్‌చార్జి జగదీష్, ఆరోగ్య సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఉచితంగా మందులిచ్చారు..**



ఏడాది క్రితం ఇంట్లో పడిపోయాను. కాలికి దెబ్బ తగలడంతో ఆపరేషన్ చేశారు. అయితే ఏడాది అయినా నొప్పి తగ్గకపోవడంతో తీవ్రంగా బాధపడుతున్నాను. దీంతో వైద్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చూపించుకున్నాను. పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఆనందంగా ఉంది.

–మారేడుపూడి నాగమణి, కశింకోట

### జగనన్న ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



లబ్ధిదారులతో కలిసి జగనన్న ఇళ్లను పరిశీలిస్తున్న పీలా రాంబాబు

అనకాపల్లి : మండలంలోని కోడూరు గ్రామంలో జగనన్న ఇళ్లను 81వ వార్డు ఇన్‌చార్జి పీలా రాంబాబు శుక్రవారం లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. ఇక్కడ 50 శాతం ఇంటి నిర్మాణ పనులు జరిగాయని, దశల వారీగా మిగిలిన పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే మండలంలో సత్యనారాయణపురం టిడ్కో గృహాలను మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంతత

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- ఎం. కోడూరు మోదకొండమ్మ ఆలయ గాలిగోపురం ప్రారంభం



డిప్యూటీ సీఎం బూడిని సన్మానిస్తున్న అతిథులు

మాడుగుల రూరల్: ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఎం. కోడూరులో మోదకొండమ్మ ఆలయ గాలిగోపురం కలశ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు మంత్రిని ఘనంగా సన్మానించారు. ముందుగా సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, ప్రభావతి దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాధి కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఎంపీపీ రామధర్మజ, వైస్ ఎంపీపీలు రాజారామ్, శ్రీనివాసరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, యువజన విభాగం మండలాధ్యక్షుడు కలిమి గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు, ఏఎంసీ డైరెక్టరు సయ్యపురెడ్డి నారాయణరావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతపై అవగాహన



విభిన్న ప్రతిభావంతులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న మురళీకృష్ణ

తుమ్మపాల : విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందించిన వాహనాలు రోడ్డుపై నడిపేందుకు అన్ని అనుమతులు ఉండేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా రవాణా అధికారి కె.వి.ప్రకాశరావు అన్నారు. ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం విభిన్న ప్రతిభావంతుల వాహనాలకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. రోడ్డు నిబంధనల ప్రకారం వాహనాలు నడపడంలో ప్రత్యేక మెలకువపై అవగాహన కల్పించామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు గల మొత్తం 28 త్రిచక్ర వాహనాలకు రిజిస్ట్రేషన్ పూర్తి చేశామన్నారు. ఇన్‌స్పెక్టర్లు ఎం. మురళీకృష్ణ, కె.శిరీష పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

కోటవురట్ల: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, వైస్ ఎంపీపీ ఆర్ఎస్ సీతారామరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ పండగ వాతారణంలో ఆటల పోటీలు సంతోషాన్ని నింపుతాయన్నారు. విజేతలకు సంక్రాంత్రి రోజున బహుమతి ప్రధానం చేస్తామన్నారు.